

## మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినం నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్‌ను ప్రగతిభవన్‌లో బుధవారం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఉద్ఘాటించారు.
– ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 25:

## హెచ్‌సీఏ అధ్యక్షుడికి అభినందనలు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 25: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్మోహన్‌రావును నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి బుధవారం శాలువా కప్పి అభినందించారు. హెచ్‌సీఏలో ఎలాంటి అవినీతికి తావులేకుండా, క్రికెట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు.

## టీఆర్టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలి



అంబర్‌పేట, అక్టోబర్ 25 : నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం కాలనీ అసోసియేషన్ కమ్యూనిటీహాల్ వద్ద పలువురు విలేకరులతో మాట్లాడారు. కాలనీ అసోసియేషన్‌కు 2015లో ఎన్నికలు జరిగాయని, వారి పదవీకాలం ముగిసి నాలుగు ఏండ్లు అవుతున్నా ఇంకా ఎన్నికలు నిర్వహించడంలేదని పేర్కొన్నారు. వెంటనే కొత్త కమిటీ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పదవీకాలం ముగిసినా అధ్యక్షుడినని చెప్పుకుంటున్న మహేశ్ ముదిరాజ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కమ్యూనిటీహాల్‌కు తాళం వేసి ఇతరులకు ఇవ్వడం లేదని ఆరోపించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కాలనీకి చెందిన వన్నాడి రమేశ్, జి.శ్రీనివాస్‌ముదిరాజ్, జి.విజయ్‌కుమార్, జాన్ విన్సెంట్, ఎస్.నర్సింగ్‌రావు, కాలనీ మైనార్టీ ప్రెసిడెంట్ అబ్బాస్, షబాబ్ ఫారుఖ్, రియాజ్, దీపక్, ఎంఏ మతిన్ కోరుతున్నారు.





మాత నిమజ్జనం సందర్భంగా హారతులు ఇస్తున్న మహిళలు, అమ్మవారి ఊరేగింపు సందర్భంగా నృత్యాలు చేస్తున్న యువతులు

# ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

సికింద్రాబాద్,అక్టోబర్ 25: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.(నవ రాత్రులు) తొమ్మిది రోజుల పాటు అమ్మ వారు వివిధ రూపాల అలంకరణలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవార్ల ఊరేగింపు సందర్భంగావివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

**మేడిబావిలో...**
మేడిబావి పోచమ్మ,ముత్యాలమ్మ ఆలయంలో ఉత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ప్రతి రోజూ భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.భక్తులకు ఆలయ నిర్వాహకులు పరికిబండ కళాప్రకాష్ అన్ని ఏర్పాట్లు చేశారు.

**బీదలబస్తీలో...**బీదలబస్తీలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు గడ్డంప్రసాద్,మల్లేష్,బాల్‌రాజ్‌గౌడ్,శేషగిరిరావు,బబ్బీ,దయా,శ్రీను,వివేక్,విద్యాసాగర్ తదితరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**ఉప్పరి బస్తీలో..**
ఉప్పరిబస్తీలో జై భవానీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని బుధవారం నిమజ్జనానికి తరలించారు.అంతకు మందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కళ్యాణ్, సాగర్, కిరణ్, గౌతమ్, టింకు,కార్తీక్,రవికిరణ్, శ్రీనాథ్, రాకేష్, ఉమేష్, రుతున్, నందు, సాయి, విజయ్,వాణి తదితరులు పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పార్టీ నాయకులకు సూచించిన డిప్యూటీ స్పీకర్



అడ్డగుట్ట, అక్టోబర్ 25 : తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పార్టీశ్రేణులకు సూచించారు. మెట్టుగూడ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఉపసభాపతి పద్మారావు గౌడ్‌ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలను తెలియజేసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఎన్నికల్లో అవలంభించాల్సిన విధానాలపై వారికి పలు సూచనలను చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికెళ్లి పార్టీ చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త అనునిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్, మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు ఏఆర్ కృష్ణ, పార్టీశ్రేణులు ప్రకాష్, గోవిందన్, కృష్ణ, లడ్డూ, వేణు, వంశి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు




అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ ఉమామహేశ్వర్

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 25: ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఉమా మహేశ్వర్ వనమాలను ప్రతిష్టాత్మక పురస్కారం వరించింది. సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ ఇండియా (ఎస్ఏఈ ఇండియా) దక్షిణ భారత దేశ విభాగం అందించే లీడర్‌షిప్ అవార్డును ఆయన అందుకున్నారు. ఇటీవల చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఎస్ఏఈ ఇండియా దక్షిణ భారతదేశ విభాగం పనితీరులో నాయకత్వ పాత్ర పోషించినందుకు ఆయనకు ఈ అవార్డును ప్రకటించారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్ఏఈ కాలేజియేట్ క్లబ్ స్థాపించి, దాదాపు పదేళ్లుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పలు వాహనాలు రూపొందించి బహుమతులు కైవసం చేసుకునేలా తీర్చిదిద్దారు. ఈ క్లబ్ ద్వారా జాతీయ స్థాయిలో పలు అవార్డులను సైతం విద్యార్థులు సాధించారు. గతేడాది సైతం ఈ అవార్డును ప్రొఫెసర్ ఉమామహేశ్వర్ గెలుచుకోవడం విశేషం. ప్రస్తుతం ఆయన ఎస్ఏఈ హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు అభినందించారు.





హుస్సేన్‌సాగర్ వద్ద అమ్మవారిని నిమజ్జనం చేసే ముందు పూజలు చేస్తున్న దృశ్యం



తొమ్మిది రోజుల పూజల అనంతరం అమ్మవారిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేస్తున్న భక్తులు